రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

అగ్రనేతల ప్రసన్నం కోసం తహతహ

శాసనసభ్యులు, మాజీ శాశనసభ్యుల చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయులలో ఇద్దరు కీలక నేతలు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో సుదీర్ఘ భేటీ నిర్వహించినట్లు పార్టీవర్గాల సమాచారం. మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తమరావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, పెద్దేముల్ మండలానికి చెందిన ఓ ప్రతినిధి శుక్రవారం అర్ధరాత్రి వరకు జరిపిన చర్చల్లో పాల్గొన్నట్లు తెలిసింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఎంపీపీగా, వైస్ ఎంపీపీగా తమ కుటుంబీకులకు అవకాశం కల్పించాలని సిద్రాల, కరణం కోరినట్లు తెలిసింది. అందుకు ఎమ్మెల్యే సానుకూలత వ్యక్తం చేశారు. అంతేకాకుండా జడ్పీటీసీ బీసీకి కేటాయించడంతో డాక్టర్ సంపత్‌కుమార్ అంశం కూడా చర్చకు వచ్చింది. ఇది వరకు ఎమ్మెల్యేతో డాక్టర్ సంపత్ బేటీ అయిన విషయం తెలిసిందే. నియోజకవర్గంలో డాక్టర్ సంపత్‌కుమార్‌కు బలమైన కేడర్ ఉన్నందున జడ్పీటీసీగా



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో సమావేశమైన మాజీ ఎమ్మెల్యేలు రోహిత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి

యాలాల నుంచి పోటీ చేస్తారా లేక తాండూరు మండలం నుంచి బరిలో ఉంటారా అని ఎమ్మెల్యేను యాలాల నేతలు అడిగినట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో నాలుగు మండలాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందామని ఎమ్మెల్యే స్పష్టం చేసినట్లు తెలిసింది.

మహేందర్‌రెడ్డి వర్గీయులలో కీలకమైన ఇద్దరు నేతలు కొంతకాలంగా ఎమ్మెల్యే కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేను కలువడం వెనక ఆంతర్యమేమిటని, వారిద్దరి రహస్య జెండా ఏమిటనేది పార్టీలో చర్చనీయంగా మారింది.

టెంట్ హౌస్‌లో అగ్ని ప్రమాదం..!

మరో రెండు షాపులకు వ్యాపించిన మంటలు

రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం

తాండూరు ఫై ఓవర్ బ్రిడ్జి వద్ద టెన్షన్ టెన్షన్

3

బెల్టు తీయండి సారూ!

ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించిన తాండూరు వాసులు

అనధికార మద్యం షాపులపై చర్యలకు డిమాండ్

స్పందించికపోతే ఆఫీసులు తాళం వేస్తామంటూ వార్నింగ్

3

నిర్లక్ష్యానికి నిలువుటద్దం

స్టీరింగ్ వదిలేసి.. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్

3

నాయకా.. మేలుకో

లోకల్ వార్

విషాద్ నగర్

షాద్‌నగర్, అక్టోబరు 4, ప్రభాతవార్త : గ్రామీణ స్థాయి మొదలుకొని మండల స్థాయి వరకు పరచి ఉన్న పదవులపై ఎన్నెన్నో ఆశలు.. ఆ పదవుల కోసం తపిస్తూనే అసెంబ్లీ ఎన్నికల్లో సేవలు.. తీరా ఎన్నికల సమయం వచ్చేసరికి కల చెదిరింది.. కథ మారింది.. ఏమి కర్మంబేమి జీవనము.. అని వేదాంతపు పాటలు పాడుకోవలసిన పరిస్థితి వచ్చింది.. కారణం రిజర్వేషన్లు ఆశావాహుల కలలను ఆకాశము నుంచి పాతాళానికి నెట్టి వేయడమే.. ఇది ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీని డిఫెన్స్‌లో పడేసిన అంశం. మరి ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు బ్యాంకు ఉన్న నాయకులు తమ మనసును ఆశలను చంపుకుని పని చేస్తారా..? రిజర్వేషన్ కేటగిరిలో ఉన్న అభ్యర్థులను గెలిపిస్తారా..? అన్నదానిపై పూర్తిగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..

షాద్ నగర్ నియోజకవర్గంలో ఆరు జడ్పిటిసి స్థానాలు ఉండగా విటిపై స్థానిక నేతలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అసెంబ్లీని తీసుకుంటే విశ్వసనీయ సమాచారం ప్రకారం.. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఇక్కడ ఏదో ఒక మండలం నుంచి జెడ్పిటిసిగా పోటీ చేసి రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్‌గా అడుగు పెడతారని వినిపించింది. కానీ ఒక్క నందిగామ మినహా ఎక్కడ కూడా జనరల్ కేటగిరికి కేటాయింపు జరగలేదు. దీనితో ఆయన అభిమానుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఫరూక్ నగర్ మండలాన్నే తీసుకుంటే ఇక్కడ గత ఎన్నికల్లో అతి తక్కువ మెజారిటీతో ఓడిపోయిన బాలరాజ్ గౌడ్ పై సానుభూతి ఉంది. ఆ సానుభూతి ద్వారా ఈ ఎన్నికల్లో గెలవచ్చని ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచిన వెంకట్రాం రెడ్డి కూడా ఉన్నారు. కానీ ఈ స్థానాన్ని ఎస్టి మహిళకు కేటాయించడంతో వీరిద్దరికీ నిరాశ మిగిలింది. మరోవైపు తాండ్ర విశాల కేశంపేట మండలం మాజీ జడ్పిటిసిగా గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. తర్వాత కాలంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఆమె ఈ విడత కూడా కేశంపేట నుండి పోటీ చేసి జడ్పీ చైర్ పర్సన్ పదవి పొందాలని ప్రయత్నించారు. కానీ కేశంపేట కూడా బీసీ జనరల్ కు కేటాయించడం, జిల్లా చైర్మన్ పదవి కూడా ఎస్సీకు కేటాయించడం రెండు చోట్ల ఆమెకు నిరాశ మిగిలింది. ఇక కొందర్గు మండలంలో జడ్పిటిసి స్థానానికి యువనేత, పార్టీలో సీనియర్ నాయకుడు పురుషోత్తం రెడ్డి కూడా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఈ స్థానాన్ని బీసీ జనరల్ కు కేటాయించడంతో ఆయనకు కూడా నిరాశ తప్పలేదు. ఒక్క చౌదరి గూడెం, నందిగామ మండలాలు మాత్రమే జనరల్ కు కేటాయించగా చౌదరిగుడా మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెప్పుకోదగ్గ నాయకులు ఎవరూ లేరు. ఇక నందిగామ మండలంలో శివ శంకర్ గౌడ్ కు జడ్పిటిసికి అవకాశం లేకపోలేదు. ఆరింట నాలుగు స్థానాలు రిజర్వేషన్ కేటగిరీలోకి వెళ్లిపోవడంతో జనరల్ కేటగిరి నాయకుల్లో తీవ్రమైన నిరాశ నెలకొంది. ఇక్కడ కూడా ఇంతే సంగతులు.. జడ్పిటిసి తర్వాత నాయకులు ఎక్కువగా ఆశలు పెట్టుకునే పదవి ఎంపీపీ. ఇది కూడా ఇంతే సంగతులు.. చిత్తగించవలెను అన్నట్టుగా మారింది. ప్రస్తుతం పేర్కొన్న జడ్పిటిసి ఆశావాహుల్లో కనీసం ఎంపీపీ కోసం పోటీపడే అవకాశం కూడా లేకుండా పోయింది. ఎంపీపీలకు సంబంధించి ఫరూక్ నగర్ మండలం ఎస్టీ జనరల్ కు కేటాయించగా, కొత్తూరు మండలాన్ని ఎస్టి మహిళకు, కేశంపేట మండలాన్ని బీసీ మహిళలకు, కొందుర్గు, చౌదరిగుడా మండలాలను బీసీ జనరల్ కు

మిగతా 3లో

స్థానిక రిజర్వేషన్లపై నియోజకవర్గ కాంగ్రెస్ నేతల అంచనాలు తారుమారు

జడ్పిటిసి స్థానాల్లో చౌదరి గూడెం, నందిగామ మాత్రమే జనరల్ కేటగిరికి..

ఎంటిసి స్థానాల్లోనూ నిరాశే.. నందిగామ ఒక్కటే జనరల్‌కు..

అభ్యర్థుల గెలుపు బాధ్యతను భుజానకెత్తుకుంటారా?

బిఆర్ఎస్‌కు అన్ని రిజర్వు కేటగిరిలోను చురుకైన నాయక గణం

సహకారం... సున్న

(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ.. ఈ పేరు ఒకప్పుడు దేదిప్యమానంలా వెలుగొందింది. నిత్యం వందలాది మంది రైతులు సొసైటీకి వచ్చిపోయేవారు. ఎరువులు కొనాలన్నా కందులు అమ్మాలన్నా, సబ్సిడీ శనగలు కొనాలన్నా పెసలు అమ్మాలన్నా రైతులకు డీసీఎంఎస్ ఆశ్రయమిచ్చింది. అంతెందుకు విద్యార్థులకు సబ్సిడీ నోటు పుస్తకాలు కావాలన్నా లభించేవి. ఇలా ఒకటా రెండా.. ఏకంగా నాలుగు దశాబ్దాల పాటు సొసైటీ మనుగడ సాధించింది. కానీ ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. ఏదైనా వ్యాపారం చేద్దామన్నా సొసైటీ ఆర్థికంగా పూర్తిగా చితికిపోయింది. రోజురోజుకు ఉద్యోగులు పదవి విరమణ పొందడంతో వారి సంఖ్య కూడా తగ్గిపోయింది. ప్రభుత్వ సహకారం కూడా క్రమంగా సన్నగిల్లుతోంది. డీసీఎంఎస్ ప్రభుత్వరంగ అనుబంధ సంస్థ. రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై అందజేసేందుకు ఏర్పాటు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, కుల సంఘాలను జిల్లా డైరెక్టర్లుగా ఎన్నుకొంటారు. మెజార్టీ సభ్యుల

మిగతా 3లో

తాండూరులో వెలవెల బోతున్న డిసిఎంఎస్ ఆఫీసు

నాలుగు దశాబ్దాల పాటు రైతులకు విశేష సేవలు

నాఫెడ్ చేయూతతో బిగుబడుల కొనుగోళ్లు

దీనావస్థలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ

వ్యవసాయ ఉత్పత్తులు సేకరించి ప్రభుత్వ గిడ్డంగులలో నిల్వ

యేటా రూ.3 నుంచి 4 కోట్ల కమీషన్ ద్వారా ఆదాయం

ఉమ్మడి జిల్లాలో యేడు కేంద్రాలలో డిసిఎంఎస్ బ్రాంచిలు

వాటికి అనుబంధంగా దుకాణ సముదాయాలూ నిర్మాణం

ఐదేళ్లుగా నిలిచిపోయిన నాఫెడ్, మార్క్‌ఫెడ్‌ల ప్రోత్సాహం

మూతబడిన కొనుగోలు కేంద్రాలు

తుప్పు పట్టి నిరుపయోగంగా ఉన్న పప్పు మిల్లు, రైస్‌మిల్లు యంత్రాలు

రూ.500 కోట్లకు పైగా డిసిఎంఎస్ ఆస్తులు

పనిలేక ఖాళీగా ఉంటున్న సిబ్బంది

మార్క్‌ఫెడ్‌లో విలీనంపై ఆశలు

నిరుపయోగంగా ఉన్న ఎరువుల గిడ్డంగి

తుప్పు పట్టిన మిల్లు యంత్రాలు

మేడ్చల్.. హల్‌చల్ లేదయా!

స్థానిక సమరం వేళ.. జిల్లాలో రాజకీయ నిశ్శబ్దం

పాలనా వ్యవస్థలన్నీ మున్సిపాల్టీల్లో విలీనం ఎఫెక్ట్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 4, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది. జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీలు అన్ని కూడ వివిధ మున్సిపాల్టీలలో విలీనం కావటంతో దీంతో జిల్లా వ్యాప్తంగ గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు, రెవెన్యూ మండలాలు మాత్రమే ఉండటం, మిగతాగ మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పోరేషన్లు ఉన్నాయి. ఇక గ్రామాల్లో, మండలాల్లో, మున్సిపాల్టీల్లో రాజకీయ నాయకుల దూకుడు కూడ తగ్గిందని చెప్పవచ్చు. రాజకీయ నిరుద్యోగం కూడ ఏర్పడిందని చెప్పకతప్పదు మరీ. గతంలో

మేడ్చల్ మున్సిపాల్టీలో నాయకత్వ కొరత

కార్యకర్తల్లో అసంతృప్తి సెగలు

మేడ్చల్, అక్టోబరు 4. ప్రభాతవార్త : మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి నియామక వ్యవహారం ఆ పార్టీ అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. స్థానికంగా పార్టీ సీనియర్లు అత్యధికంగా పోటీ పడుతుండటమే ఇందుకు కారణం. పార్టీ సారథ్య బాధ్యతలు ఎవరికి కట్టబెట్టినా మిగిలిన ఆశావహుల్లో అసమ్మతి పెల్లుబుకుతుందన్న సంకోచంతో అధిష్ఠానం ఈ నిర్ణయాన్ని వాయిదా వేస్తోంది. దీంతో తమకు దిశా నిర్దేశం చేసే నాధుడు ఎవరని పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. మరోవైపు సరైన సారథి లేక విసిగిపోయిన కార్యకర్తలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారని పార్టీలో చర్చ జరుగుతోంది.

బలోపేతం దిశగా అడుగులు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానికంగా పార్టీ బలోపేతానికి పిసిసి దూకుడు పెంచింది. జిల్లాల వారీ డిసిసి, మున్సిపాల్టీ, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలను నియమించటంపై దృష్టి కేంద్రీకరించింది. పార్టీ పదవుల కోసం పోటీ ఎక్కువగా ఉన్న చోట బుజ్జగింపు చర్యలు చేపడుతూ స్థానిక నేతలను ఏకాభిప్రాయానికి తీసుకువస్తున్నారు.

అయితే మేడ్చల్ మున్సిపాల్టీలో కాంగ్రెస్ కమిటీ సారథ్యం కోసం 21 మందికి పైగా నాయకులు పోటీపడుతున్నారు. వారిలో ఎక్కువ మందికి పార్టీలో అగ్రనేతల ఆశీసులుండంతో ఎవరికి వారు తగ్గేదేలె అంటూ భీష్మించుకు కూర్చున్నారు. మేడ్చల్ కాంగ్రెస్ రాజకీయాలను ప్రభావితం చేసే నలుగురు కీలక నేతల అభిప్రాయం తుది నిర్ణయంలో కీలకం కానుంది.

నలుగురు కీలక నేతలు ఎవరు?

తోటకూర వజ్రేష్ యాదవ్ : ప్రస్తుతం మేడ్చల్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్. గతంలో టిడిపి నాయకుడిగా రేవంత్ రెడ్డితో కలసి పనిచేశారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వెంటనే ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరి సన్నిహిత వర్గానికి దగ్గరయ్యారు. ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఈ అనుభవంతో నియోజకవర్గంలో తన వర్గాన్ని కూడగట్టుకుని కార్యకర్తల అభిమానాన్ని చూరగొన్నారు.

సుధీర్ రెడ్డి : టీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా పనిచేశారు. కొంతకాలం మేడ్చల్ రాజకీయాల్లో ప్రభావవంతమైన నేతగా నిలిచారు. తరువాత కాంగ్రెస్‌లో చేరి స్థానికంగా బలమైన వర్గాన్ని కొనసాగిస్తున్నారు. ఆయన అనుభవం, మాజీ ఎమ్మెల్యే స్థాయి గుర్తింపు కారణంగా ఆయన మద్దతు పొందడం అనేది ఆశావహులకు కీలకం.

హరి వర్ధన్ రెడ్డి – కాంగ్రెస్ పార్టీలో పేరున్న నేత, పలుమార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. పరిగి నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి, అలాగే మేడ్చల్ నుండి కాంగ్రెస్ తరఫున కూడా ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ప్రస్తుతం ఆయన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జిల్లా స్థాయిలో గట్టి పట్టు కలిగి ఉండటం వల్ల ఆయన మద్దతు స్థానిక ఆశావహులకు బలం అవుతోంది.

నక్క ప్రభాకర్ గౌడ్ – టిడిపి, బీఎస్పీ తరఫున రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్నప్పటికీ విజయాన్ని అందుకోలేకపోయారు. కానీ నియోజకవర్గ స్థాయిలో ఆయనకు గుర్తింపు ఉంది. ప్రస్తుతం పదవి కోసం పోటీ చేయకపోయినా, తన వర్గానికి చెందిన నాయకులను ముందుకు నెడుతున్నారు.

ఆశావాహుల్లో బిసి, ఎస్‌సి వర్గాలు

మేడ్చల్ మున్సిపల్ స్థాయిలో

మిగతా 4లో

మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్‌లో గందరగోళం

పార్టీకి సారథి లేక కార్యకర్తల అసహనం

అధ్యక్ష పదవి భర్తీలో ఏడేళ్లుగా జాప్యం

పగ్గాల కోసం 21 మంది పోటీ

ఏకాభిప్రాయం లేకపోవడంతో పిసిసికి తలనొప్పులు

ఏ నిర్ణయం తీసుకున్నా అసమ్మతులకు తెరలేచే ప్రమాదం

ఉందని అభిష్ఠానం మీనమేషాలు

పక్క పార్టీల వైపు క్యాడర్ చూపు?

హకీంపేట్ ఆర్టీసి బస్టాండ్ వద్ద రాజీవ్‌రహదారి పక్కన మురికినీటి నిల్వ దృశ్యం

హకీంపేట్ ఆర్టీసి బస్టాండ్ మురికి కూపం

మురుగు నీరు నిల్వతో దోమల విజృంభణ

ప్రయాణికులకు తీవ్ర అవస్థలు

శామీర్‌పేట, అక్టోబరు 4, ప్రభాతవార్త : హకీంపేట్ ఆర్టీసి బస్టాండ్ వద్ద రాజీవ్‌రహదారి పక్కన (నగరం నుంచి హకీంపేట్ వచ్చే వైపున) మురికినీటి నిల్వతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ ఆర్టీసి బస్టాండ్ వద్ద నగరం నుంచి తూంకుంట వైపునకు వెళ్లే బస్టాండ్ వద్ద రాజీవ్‌రహదారి పక్కన మురికినీరు నిల్వ ఉండటంతో ప్రయాణీకులు బస్టాండ్ వద్ద నిలబడాలంటే మురికి వాసన దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రాజీవ్‌రహదారిన నిత్యం వందలాది బస్సులు వాహనాల రాకపోకలు ఉంటుంది. అయితే ఆ బస్టాండ్ వద్ద ప్రయాణీకులు నిలబడకుండా మురికి కూపంతో దుర్గంధం, దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. వెంటనే రాజీవ్‌రహదారి సంబంధిత అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులు, తూంకుంట మున్సిపల్ అధికారులు స్పందించి ఆ బస్టాండ్ వద్ద మురికి నీటి నిల్వ లేకుండ చూడాలని ప్రయాణీకులు, స్థానికులు, ఆర్టీసి ఉద్యోగులు పలువురు కోరుతున్నారు. రాజీవ్‌రహదారిన ఓ వైపున హకీంపేట్ ఆర్టీసి డిపో ఉండటం, మరో వైపున అల్వాల్ సొసైటీ భవనాలు, ఖాళీ స్థలం ఉండటం అక్కడే బస్టాండ్ ఉండటం, మురికి నీటి నిల్వతో అందరు కూడ ఇబ్బందులు పడుతున్నారు. నగరం నుంచి హకీంపేట్ వచ్చే వారు ఆ బస్టాండ్ వద్ద దిగి వెళ్లటం, అదే విధంగ హకీంపేట్ నుంచి తూంకుంట, శామీర్‌పేట, అలియాబాద్, మజీద్‌పూర్, తుర్కపల్లి, గజ్వేల్, సిద్దిపేట్, కరీంనగర్ రూట్‌లో బస్సుల్లో వెళ్లటానికి ఆ బస్టాండ్ వద్ద ప్రయాణీకులు నిలబటం జరుగుతుందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మురికి నీరు నిల్వ ఉండకుండ తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు, స్థానికులు, ఆర్టీసి ఉద్యోగులు పలువురు కోరుతున్నారు.

మోజుతీరాక ఛీత్కారం

ప్రేమికుడి మోసం భరించలేక ఆత్మహత్య

4

కనుమరుగైన మండల పరిషత్‌లు, గ్రామ పంచాయతీలు

సందడి లేని రాజకీయ శిబిరాలు

మూడుచింతలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కొత్తగా మున్సిపాల్టీ కార్యాలయంగా ఏర్పాటు చేసిన దృశ్యం

జిల్లా పరిషత్ అంటూ లేకుండా పోయి కనుమరుగు అయ్యాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలు గ్రామపంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ అంటూ లేకపోవటంతో స్థానిక ఎన్నికలు అంటూ లేకపోవటంతో రాజకీయం కూడ సన్నగిల్లిందని చెప్పవచ్చు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడ అన్ని గ్రామాలు కూడ మున్సిపాల్టీలుగ మారటం వాటికి ఇంతలో ఎన్నికలు లేకపోవటంతో ఇక ఎన్నికలు అంటూ లేకపోవటంతో రాజకీయ నాయకులు కూడ అసంతృప్తిలో ఉంటున్నట్లు చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాల్టీలకు ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాల్లో, మున్సిపాల్టీల్లోనూ రాజకీయ సందడి అంటూ ఉండదని స్పష్టంగా చెప్పవచ్చు.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలు మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, కీసర, ఘట్‌కేసర్ మండల పరిషత్‌లు, వీటికి ఒక జిల్లా పరిషత్, 61 గ్రామపంచాయతీలు ఉండేవి. అయితే అవి అన్ని కూడ పరిసర మున్సిపాల్టీల్లోకి వెళ్లటం, కొత్తగా మూడు మున్సిపాల్టీలుగా అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్‌లను కావటం, అంతకు ముందు జిల్లాలో 10మున్సిపాల్టీలు, మూడు మున్సిపల్ కార్పోరేషన్లు, మరో మూడు కొత్త మున్సిపాల్టీలుగా మారటంతో అన్ని కూడ మున్సిపాల్టీలుగ మారి గ్రామాలు అన్ని కూడ పట్టణ ప్రాంతాలుగ పట్టణ వార్డులుగా, మున్సిపాల్టీలుగ మారాయి. ఇదీ ఇలా ఉండగ ఇక జిల్లాలో మాత్రం 15 గ్రామపంచాయతీల్లో వార్డుసభ్యులు, ఉపసర్పంచు, సర్పంచులు ఉండే వారు, మండల పరిషత్‌లో ఎంపిటిసిలు, వైస్‌ఎంపిపి, ఎంపిపి, జడ్పిటిసిలు అంటూ ఉండే వారు, ఇక జిల్లా పరిషత్‌లో జడ్పిటిసిలు, వైస్‌చైర్మన్, చైర్మన్లు ఉండే వారు. ఇక గ్రామాలు అన్ని కూడ మున్సిపాల్టీలుగ మారటంతో రాజకీయ నాయకుల్లోనూ ఉత్సాహం తగ్గిందని చెప్పకతప్పదు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్స్‌లో అధికారుల పాలన కొనసాగటంతో ప్రజాప్రతినిధులు అంటూ లేకుండా పోయారు. జిల్లాలో ఉన్న ఆయా మున్సిపాల్టీలు కూడ ఉంటాయా..? లేక జిహెచ్ఎంసిలో విలీనం అవుతాయా అనేది కూడ రాజకీయ నాయకుల్లోనూ చర్చనీయాంశంగ మారింది. ఏది ఏమైనా వచ్చే జనవరి,ఫిబ్రవరి వరకు మున్సిపల్ ఎన్నికలు అంటూ ఉండకపోవచ్చని పలువురు భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగ హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలు తప్ప మిగతా జిల్లాల్లో స్థానిక సంస్థల గ్రామపంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మాత్రం ఇంతో ఎన్నికలు అంటూ లేకపోవటంతో రాజకీయ నాయకుల్లో ఉత్సాహం కొరవడిందని చెప్పవచ్చు.

మూతబడిన మండల పరిషత్ కార్యాలయం

జంటనగరాల్లో ఆర్టీసి బాదుడు

-ఆర్డినరీ, మెట్రోఎక్స్‌ప్రెస్, ఈఆర్డినరీల్లో అదనపు వసూళ్లు

-మొదటి స్టేజీకి రూ.5 నాలుగో స్టేజీ నుంచి రూ.10 పెంపు

-అలాగే మెట్రోడీలక్స్, ఈమెట్రో, ఎసి సర్వీసుల్లో

-మొదటిస్టేజీ రూ.5 రెండోస్టేజీ నుంచి రూ.10 అదనం

-రేపటి నుంచి అమల్లోకి రానున్న కొత్త ఛార్జీలు

హైదరాబాద్,అక్టోబర్ 4,ప్రభాతవార్త:

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక భారం మోయలేని తరుణంలో జంటనగరాల్లో ఆర్టీసి బస్సు చార్జీలను పెంచాలని నిర్ణయించకుకుంది. సిటీ బస్సుల్లో . మొదటి మూడు స్టేజీల వరకు రూ.5 పెంపు, నాలుగో స్టేజ్ నుంచి రూ.10 పెంపు వర్తించనుంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈఆర్డినరీ, ఈ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పెంచిన ఛార్జీలు వసూలు చేస్తారు. అలాగే.. మెట్రో డీలక్స్, ఈమెట్రో, ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు ప్రారంభించింది. రాబోయే రెండేళ్లలో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. ఎలక్ట్రిక్ బస్సుల మెలిక సదుపాయాల వ్యయాన్ని సమకూర్చుకునేందుకు సిటీ బస్సుల్లో అదనపు ఛార్జీని విధించేందుకు సర్కార్ అనుమతి ఇచ్చింది.ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 25 డిపోలు ఉన్నాయి. అందులో 6 డిపోల పరిధిలో 265 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా.. ఈ ఏడాదిలో అందుబాటులోకి రానున్న మరో 275 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక భారాన్ని మోయలేం.. అందుకే చార్జీలు పెంచాల్సి వస్తోందని టీజీఎస్ఆర్టీసీ అంటోంది.

ఆరోగ్యశ్రీ ప్రతి ఒక్కరికి శ్రీరామరక్ష

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని బలమైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్న ఉద్దేశ్యంతో రెండు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో కోట్లాది మంది పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్షగా నిలుస్తుందనీ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ లోని సాయి నగర్ ప్రాంతానికి చెందిన పాలడుగు వెంకటకృష్ణా గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలుసుకుని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని తక్షణమే స్పందించి సదరు వ్యక్తికి ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 8,80,000.00 విలువ గల చెక్కును బండి రమేష్ వారి స్వగృహానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో చేరుకుని చెక్కును అందించారు.కార్యక్రమంలో కూకట్‌పల్లి టిడిపి నాయకు డు చిలుకూరి చందు, వినాయక నగర్ నగర్ అధ్యక్షుడు సిద్దు, లక్ష్మణ్ , పుష్ప రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, యుగేందర్ రెడ్డి,పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, మధు, రామ్మోహన్‌రావు, భరత్, నరేందర్, మహేందర్, రేణుక, సాయి భారతి పాల్గొన్నారు.

అన్నపూర్ణేశ్వరి యోగ మాత ఆలయాన్ని సందర్శించిన రాజేశ్వరరావు

సద్గురు జగన్ గురూజీ ఆశీస్సులు అందుకుంటున్న వడ్డేపల్లి

కూకట్‌పల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

దసరా పండుగ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గాజులరామరంలోని దేవి శ్రీ అన్నపూర్ణేశ్వరి యోగ మాత ఆలయాన్ని సందర్శించి మాత అన్నపూర్ణేశ్వరి దేవి దర్శనమును గావించారు. అనంతరం సద్గురు జగన్ గురూజీ వేద ఆశీర్వచనములతో ఆశీర్వదించగా, గాజులరామారంలోని శ్రీ యోగమాత అన్నపూర్ణేశ్వరి దేవి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని అమ్మవారి అనుగ్రహం ఉండాలని భక్తుల జీవితంలో అమ్మవారి దైవశక్తి, దైవకృప, రక్షణ, ఆనందం, శాంతి, సంపద, కోరికల నెరవేర్పు కలగాలని కోరుకుంటున్నానని రాజేశ్వరరావు తెలిపారు.

పేదలకు వరం ఉచిత వైద్య శిబిరం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

కొంపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వరం... ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుని కలిసిన నాయకులు

దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

దుండిగల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విజయదశమి పర్వదినం సందర్భంగా ఐటీ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు జిల్లా ఇంచార్జ్ దుదిల్ల శ్రీధర్ బాబుని వారి నివాసంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు వారితో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ ఓబిసి అధ్యక్షులు కుమార్ యాదవ్, దూలపల్లి సహకార బ్యాంక్ డైరెక్టర్ రాజు, మహేందర్ రెడ్డిలు కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు

చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త:

చిక్కడపల్లి బాపూ నగర్‌లోని బాపుసే వక్ సమాజ్, శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి ఆలయంలో జరుగుతున్న శరన్న వరాత్రోత్స వాలు ముగిసాయి. శివశ్రీ ఆనంద్‌స్వామి, శివశ్రీ ఈశ్వర్‌స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా పదకొండు రోజుల పాటు నిర్విరామంగా విశేషంగా పూజాది కార్యక్ర మాలు నిర్వహించారు. ఆ జగన్మాత ఆశీస్సులతో సకల సుఖాలు ప్రతి ఒక్కరికీ కలగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఉత్సవాలు జరిగిన ప్రతిరోజు లలితాసహస్రనామ పారాయణ కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం : మంత్రి పొన్నం ప్రభాకర్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 4, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రభుత్వంతో అభివృద్ధిలో ముందుకు వెళుతున్నామని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జూబ్లిహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్, యూసుఫ్‌గూడ డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ ఏజీ కాలనీ చౌరస్తా నుంచి నటరాజ్‌నగర్, శంకర్‌లాల్ నగర్‌లో రూ.2కోట్ల,16లక్షల వ్యయంతో, యూసుఫ్‌గూడ డివిజన్ గణపతి కాంప్లెక్స్ సాయి మనోహర్ అపార్ట్‌మెంట్స్ రూ.7కోట్ల 17లక్షల వ్యయంతో సిసిరోడ్లకు, కమ్యూనిటీ హాల్ స్టోరీజి నిర్వాహణ పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.70లక్షల వ్యయంతో హైదరాబాద్ మెట్రో పాలిటన్ నీటి సరఫరా, మురుగు నీటి బోర్డు నుంచి యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీ కృష్ణానగర్ ఏ బ్లాక్‌లో 6వందల ఎమ్ఎమ్ మురుగునీటి ప్రధాన లైన్లపై దెబ్బతిన్న మాన్‌హోల్ పునర్నిర్మాణం, కృష్ణా నగర్ బి, సి బ్లాకుల్లో 2వందల ఎమ్ఎమ్ మురుగు పైప్‌లైన్ భర్తీ చేయడం, మాదురి హాస్పిటల్ లైన్‌లో, శాలి వాహన నగర్ వద్ద దెబ్బతిన్న 2వందల ఎమ్ఎమ్ బిఐఏ మురుగునీటి పైప్‌లైన్ భర్తీ చేయడం యూసుఫ్‌గూడ బస్తీ ప్రాంతాలలో దెబ్బతిన్న పైప్‌లైన్‌లను పునర్నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో 60వేలకు పైగా నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేశారని 2వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 5వందలకి గ్యాస్ అందిస్తున్నామని తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గం అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అదేవిధంగా పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందించామని ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నామని ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీలు మీర్జా రహమత్ బెగ్ ఖాద్రి, మీర్జారియాజ్ హాల్ హాసన్ ఎఫండీ, కౌసర్ మొహినుద్దీన్, డిప్యూటి మేయర్ మోతె శ్రీలత, చైర్మన్లు ఇనగాల వెంకట్రామిరెడ్డి, డైరీ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్, జూబ్లిహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి నవీన్‌యాదవ్, అజారుద్దీన్,

ఎర్రగడ్డలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.

కార్పోరేటర్ సీఎన్‌రెడ్డి, జోనల్ కమీషనర్ హేమంత్,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో.....

జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోని యూసుఫ్‌గూడ, డివిజన్ మహమ్మదీయ ఫంక్షన్‌హాల్‌లో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద మహిళా శక్తి మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్‌లను మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గత 10 సంవత్సరాలుగా ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్న కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం ఎర్రగడ్డ యూసుఫ్‌గూడ డివిజన్‌లలో లబ్దిదారులకు కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఎన్నో మహిళా అభివృద్ధి పథకాలు కొనసాగిస్తున్నామని అన్నారు.

నవ్యనాటక సమితి "50వ అఖిల భారత సంగీత నృత్య పోటీలు"

చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త:

స్వర్ణోత్సవ సంవత్సరమ్ ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో "50 వ అఖిల భారత సంగీత నృత్య పోటీలు" నవంబర్ నెలలో వైభవంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్, సమన్వయకర్తలు నిష్ఠల సుధామాల, మధుమతి కులకర్ణిలు తెలియజేసారు. శనివారంనాడు చిక్కడపల్లిలోని సమితి కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ (గోడపత్రిక) ను రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర, పోటీల నిర్వాహక సంఘం సభ్యులు రజిత్ ఆకుల, డాక్టర్ కామిశెట్టి గోదాలక్ష్మి, డాక్టర్ ఇందిరా హేమలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జి. వసుంధర మాట్లాడుతూ 1961 వ సంవత్సరం నుంచి మన సంస్కృతిని ప్రతిబింబించే శాస్త్రీయ సంగీత నృత్య రీతుల్లో యువకళాకారులను ప్రోత్సహిస్తూ, జాతీయ సమైక్యతకు కళారంగం ద్వారా తోడ్పడుతున్న నవ్య నాటక సమితి సాంస్కృతికరంగ సేవను ప్రశంసించారు.ఈ పోటీలను ఉత్తర దక్షిణ భారతదేశంలోని శాస్త్రీయ సంగీత, నృత్య రీతులైన ..హిందుస్తానీ సంగీతం గాత్రం, సితార్, తబలా, ..కర్ణాటక సంగీతం గాత్రం, వీణ, వయోలిన్, మృదంగం లలోనూ,..భరతనాట్యం, కూచిపూడి, కథక్ మరియు ఆంధ్రనాట్యం లలో వయస్సు అధారంగా యువకళాకారులను సీనియర్లు, జూనియర్లు, సబ్ జూనియర్లు గా విభజించి పోటీలను నిర్వహిస్తామని సుధామాల తెలియజేసారు.ఈ

నవ్యనాటక సమితి "50వ అఖిల భారత సంగీత నృత్య పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

పోటీలలో పాల్గొనే ఆసక్తి కలవారు దరఖాస్తు ఫారాలను, సిలబస్ మరియు పోటీల నియమ నిబంధనలు, అక్టోబర్ 5 నుంచి నవ్య నాటక సమితి వెబ్‌సైట్ నవ్యనాటకసమితి.ఓర్‌జి ద్వారా నుంచి పొందవచ్చు.

ఏది తినాలన్నా..కల్తీ కల్తీ

-పాలప్యాకెట్ నుంచి అల్లంపేస్ట్ వరకు అన్నింట్లో నకిలీలే..

-హోటళ్లు, పాస్ట్‌ఫుడ్‌సెంటర్లలో నాసిరకం నూనెలు

-మరిగించిన నూనెలను మళ్ళీ మళ్ళీ వాడకం -అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్న ప్రజలు

హైదరాబాద్,అక్టోబరు 4,ప్రభాతవార్త:

నగరంలో కల్తీ ఆహారం కారణంగా ఆస్పత్రులకు వెళ్లేవారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుంది. జిహెచ్ఎంసితో పాటు ఏప్రభుత్వ విభాగం దీనిపై శ్రద్ధ చూకపోవడంతో నగరంలో కల్తీకి అడ్డుకట్ట పడటం లేదు. అన్నిరంగాల్లో ముందంజలో నిలుస్తున్న హైదరాబబాద్ నగరం కల్తీలో కూడా నెంబర్‌వన్‌గా మారనుందా అనే అనుమానాలు తలెత్తున్నాయి. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యంతో ముడిపడి ఉన్న నిత్యావసర వస్తువులను సైతం కృత్రిమంగా తయారు చేసి విక్రసిస్తున్నారు. హైడ్రోజన్ ఫెరాక్సైడ్ వంటి కెమికల్స్‌ను కలిపి తయారు చేస్తున్నారు. అల్లం, కారం, పసుపు, జిలకర్ర, సాజిర, బాదం, లవంగాలు, ఇలాచీలు,గసగసాలు, మిర్యాలు ..ఇలా ఒకటేంటి ఇంటిలోని వంటగదిలో ఉండే ఆహార పదార్థాల తయారికి ఉపయోగించే వన్నీ నకిలీవి తయారు చేస్తున్నారు. కారంలో కృతిమ రంగు, ఇటుకపొడి, రంపం పొట్టు, సపోట విత్తనాలు, బట్టల సోడాతో చెక్కెర, కుళ్ళిన అరటిపండ్ల గుజ్జు, అలుగడ్డలు వేసి అల్లం పేస్ట్ వంటివి కలుపుతున్నారు. అలాగే వంటల్లో వాడే నూనెల్లో చనిపోయిన పందులు, పశువులు, ఇతర జంతువుల కళేబరాల నుంచి నూనెలను తయారు చేస్తున్నారు. అలాగే చిన్న పిల్లలు తాగే పాలు సైతం కృత్రిమంగా తయారు చేస్తున్నారు. యూరియా, సర్ప్ తదితర మిశ్రమాలను కొద్దిశాతం పాలలో కలిసి విక్రయిస్తున్నారు. ఇలా నగర శివారు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకుని కల్తీ సరుకులను యథేచ్ఛగా తయారు చేసి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. ముఖ్యంగా పాతబస్తీ, కాటేదాన్, శంషాబాద్, జల్‌పల్లి, పటాన్‌చెర్వు, బాలాపూర్, పహాడీ షరీఫ్, మీర్‌పేట్, రాజేంద్రనగర్, జీడిమెట్ల తదితర ప్రాంతాల్లో గోదాములను ఏర్పాటు చేసుకుని ఈదందాలకు పాల్పడుతున్నారు.

మరిగించిన నూనెతోనూ ముప్పే..

నగరంలో ఏవీధిలో చూసినా హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్,టిఫిన్ సెంటర్లకు కొదవలేదు. తీరిక లేని సమయాల్లో వారాంతాల్లో చాలామంది ఆహార ప్రియులు వీటిని లొట్టలేసుకుని మరీ తింటున్నారు. వంటనూనెలను నాలుగైదు సార్లు వాడటం, శుభ్రత పాటించకపోవడం, నకిలీ నూనెలు వాడటం వంటివి చేస్తున్నారు. దీంతో అక్కడ తిన్న వినియోగదారులు ఆసుపత్రుల పాలవుతున్నారు. నూనెను ఎక్కువసార్లు మరింగించడం వల్ల అందులోని టోటల్ కాంపౌండ్స్ (టిపిసి)ప్రీరాడికల్స్‌గా మారుతాయని వైద్యులు తెలుపుతున్నారు. సాధారణంగా వంటనూనెలో పోలార్ కాపౌండ్స్ 25శాతానికి మించేతే దాన్ని మార్చాలని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలు చెబుతున్నాయన్నారు. కానీ దాదాపు అన్ని హోటళ్లలో మోతాదుకు మించి హానికరమైన ఫుడ్‌కలర్స్, టేస్టింగ్ సాల్ట్, సోయా సాస్‌లను వినియోగిస్తున్నారు. దీంతో కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల రక్తనాళాలు గట్టిపడటం, ఆల్జీమర్స్, కాలేయ,గుండె సంబంధిత వ్యాధులు, హైపర్ టెన్షన్, కొవ్వుపెరగడం, స్థూలకాయం, ఉదరకోశ, అన్నవాహిక క్యాన్సర్ల బారిన పడే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

ఢిల్లీపై అహ్మదాబాద్ ఘనవిజయం

-ప్రైమ్ వాలీబాల్ లీగ్

ఢిల్లీ -అహ్మదాబాద్ జట్లమధ్యపోటీ దృశ్యం

హైదరాబాద్, అక్టోబర్ 4,ప్రభాతవార్త:

ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) లో ఐదు సెట్ల థ్రిల్లర్స్ అభిమానులను అలరిస్తున్నాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన మరో ఉత్కంఠ పోరులో అహ్మదాబాద్ డిఫెండర్స్ 3-2 (1315, 1315, 1513, 158, 1816) సెట్ల తేడాతో ఢిల్లీ తూఫాన్స్‌పై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. తొలి రెండు సెట్లు ఓడి ఓటమి అంచుల్లో నిలిచిన అహ్మదాబాద్ గొప్పగా పుంజుకొని తేడాతో ఢిల్లీని ఓడించింది. అద్భుత ప్రదర్శన చేసిన ఆ జట్టు ఆటగాడు అంగముత్తు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ రెండు తొలి రెండు సెట్లలో ఢిల్లీ తూఫాన్స్ పూర్తి ఆధిపత్యం చెలాయిస్తే.. ఆ తర్వాత అహ్మదాబాద్ అద్భుతంగా పుంజుకుని మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఆట ఆరంభంలో ఢిల్లీ కెప్టెన్, సెట్టర్ సక్లయిన్ తారిఖ్ తన మిడిల్ ఎటాకర్లను సమర్థవంతంగా ఉపయోగించుకున్నాడు. ఢిల్లీ ఆటగాడు జీసస్ చౌరియో పదునైన ఎటాక్స్‌తో అహ్మదాబాద్ డిఫెన్స్‌కు సవాల్ విసిరాడు. కార్లోస్ బెర్రియోస్ కొట్టిన సూపర్ సర్వ్ ఢిల్లీకి ఆధిక్యాన్ని అందించింది. చౌరియో, అనూ జేమ్స్ కూడా చెలరేగడంతో తొలి రెండు సెట్లను ఢిల్లీ సునాయాసంగా గెలుచుకుంది. అయితే, మూడో సెట్‌లో అహ్మదాబాద్ స్టార్ ఆటగాడు షోన్ టి జాన్ కోర్టులోకి అడుగుపెట్టడంతో మ్యాచ్ గతి మారింది. అతని రాకతో డిఫెండర్స్ ఆటలో కొత్త ఉత్సాహం వచ్చింది.క్లిష్టమైన దశలో షోన్ టి జాన్ పవర్ ఫుల్ స్పైక్‌తో సూపర్ పాయింట్‌ను సాధించి అహ్మదాబాద్‌ను తిరిగి రేసులోకి తెచ్చాడు. ఆతర్వాత అభినవ్‌ను కోర్టులోకి తీసుకురావడం కూడా జట్టుకు కలిసొచ్చింది. అతని రాకతో డిఫెన్స్ బలపడటంతో మ్యాచ్‌పై అహ్మదాబాద్ పట్టు సాధించింది. ఆలస్యంగా ఫామ్ అందుకున్న బత్తూర్ బత్సూరి కీలక పాయింట్లతో జట్టుకు అండగా నిలిచాడు. అభిన్ తన నిలకడైన బ్లాక్స్‌తో ఢిల్లీకి అడ్డుకట్ట వేయడంతో అహ్మదాబాద్ వరుసగా రెండు సెట్లు నెగ్గి స్కోరు సమం చేసింది. ఇక, చివరి సెట్ ఆద్యంతం నువ్వా నేనా అన్నట్లు సాగింది. అయితే, పట్టు వదలని అహ్మదాబాద్ 1816 తో సెట్‌ను మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

రాజారెడ్డిని పరామర్శిస్తున్న రామచందర్ రావు

అల్వాల్, అక్టోబరు 4 ప్రభాతవార్త:

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన పార్టీ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. రాజిరెడ్డి నివాసానికి వచ్చిన రాంచందర్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ పరంగా అండగా ఉంటానని ఆయనకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు అజయ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, శ్రీనివాస్ వర్మ, మల్లిఖార్జున్ గౌడ్, గోపి, వినయ్, కరుణ శ్రీ, సుజాత, ఉష తదితరులు పాల్గొన్నారు.

పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా రాజేంద్రనగర్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి హాజరై నివాళులర్పిస్తున్న దృశ్యం

బాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న బక్కని

బాల్ రెడ్డిని పరామర్శించిన టిడిపి జాతీయ నాయకులు బక్కని నరసింహులు

నందిగామ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : నందిగామ మండల కేంద్రానికి చెందిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత, కార్మిక నేత, సీనియర్ నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డిని టిడిపి జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు పరామర్శించారు. గత కొన్ని రోజులుగా బాల్ రెడ్డి అనారోగ్యం బారిన పడినట్లు సమాచారం తెలుసుకున్న ఆయ న శనివారం సాయంత్రం నందిగామలో బాల్‌రెడ్డి ఇంటికివచ్చి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆందోళన పడాల్సిన అవసరం లేదు,అధైర్య పడొద్దు త్వరగా కోలుకుంటావని ధైర్యం చెప్పి వెళ్లారు.

మాజీ సర్పంచ్ లక్ష్మయ్య మృతి పార్టీకి తీరని లోటు

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్ కుమార్

కేశంపేట అక్టోబర్ 4 ప్రభాతవార్త : ఉమ్మడి పోమాలపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామల సర్పంచిగా రెండు గ్రామాలకు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన ఉమ్మడి గ్రామాల మాజీ సర్పంచ్ గోవిందు లక్ష్మయ్య గుప్తా ఆకస్మికంగా మరణించడం పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్ కుమార్ అన్నారు. పోమాలపల్లి, కొండారెడ్డిపల్లి ఉమ్మడి గ్రామల మాజీ

లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

సర్పంచ్ గోవిందు లక్ష్మయ్య గుప్త సేవలు చిరాస్మరణీయమంటూ స్మరించుకుంటు లక్ష్మయ్య కుటుంబాన్ని, కుటుంబ సభ్యులను శనివారం నివా ళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కొండారెడ్డిపల్లి గ్రామ పెద్దలు వానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్, మాజీసర్పంచ్ పల్లెస్వాతిబాలేశ్వర్, పోలెపోగు రాజు, బుర్రి భూపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచులు సూరం శ్రీనివాస్, పెబ్బే శివకుమార్, డాక్టర్ పసుల లింగం ముదిరాజ్, పామ్ శేఖర్ రెడ్డి, వీరమల్ల రాములు గుప్తా, దేవాదాయ కమిటీ చైర్మన్ కుమ్మరి సత్యనారాయణ, పామ్ తిరుపతి రెడ్డి, పామ్ విజేందర్ రెడ్డి, బాణాల శ్యాం కుమార్, బుర్రి మల్లేష్ గౌడ్, కొక్కల్ల కుమారస్వామి పాల్గొన్నారు.

సహకారం సున్న

(మొదటి పేజీ తరువాయి)

ఓటు ఆధారంగా డీసీఎంఎస్ చైర్మన్లు ఎన్నికవుతారు. చైర్మన్, ఏడుగురు డైరెక్టర్లు, జిల్లా బిజినెస్ మేనేజరు, శాఖల బ్రాంచిమేనేజర్లు సంస్థ పురోగతికి కృషి చేస్తారు. గతంలో ఖరీఫ్ పంటలకు యూరియా, డీఏపీ, విత్తనాలను సబ్సిడీపై అందజేసేవారు. వీటిని కొనుగోలు చేసేందుకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చేవారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ఆర్థిక సహాయంతో మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్‌లు సంయుక్తంగా ఖరీఫ్ కంది, పెసలు, మినుము పంటలను కొనుగోలు చేశాయి. సివిల్ సప్లై సహకారంతో వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టారు. సోయాబీన్ కూడా కొనుగోలు చేశారు. జిల్లాలో అవసరమైన చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పెద్ద మొత్తంలో వ్యవసాయ ఉత్పత్తులు సేకరించి ప్రభుత్వ గిడ్డంగులలో నిల్వ ఉంచేవారు. ఇలా ప్రతి సీజన్‌లో పంటల కొనుగోలుపై ఒక శాతం కమీషన్ డీసీఎంఎస్‌కు సమకూరింది.

ప్రతియేటా రూ.3 నుంచి 4 కోట్ల రూపాయల కమీషన్ సమకూర్చేందుకు అధికారులు, సిబ్బంది శక్తివంచన లేకుండా కృషి చేశారు. కానీ ఐదేండ్లుగా కొనుగోళ్లు కేంద్రాలు నిలిచిపోయాయి. నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లు కూడా డీసీఎంఎస్ ద్వారా కొనుగోళ్లకు ప్రోత్సాహం అందించడం లేదు. 2020లో కొడంగల్‌లో కందుల కుంభకోణం తర్వాత డీసీఎంఎస్ విశ్వనీయత కోల్పోయిందని విమర్శలు వచ్చాయి. ప్రభుత్వ మార్కెట్ యార్డులు కూడా రైతులకు అందుబాటులోకి వచ్చాయి. గతంలో నియోజకవర్గ కేంద్రాల్లోనే మార్కెట్ యార్డులు ఉండేవి. గత పదేండ్లుగా రెండు మండలాలకు ఒక కొత్త మార్కెట్ యార్డులు నిర్మించారు. నూతన కమిటీలు నియమించి మార్కెట్ చైర్మన్ల పాలనలో రైతులు వ్యవసాయ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయిస్తున్నారు. వాటికి తోడు అధిక వర్షాల వల్ల ఖరీఫ్ ఉత్పత్తులు కూడా సన్నగిల్లాయి.

గతంలో వికారాబాద్ జిల్లా అంతటా కలిపి 5 లక్షల క్వింటాళ్ల కందులు దిగుబడులు సాధించేవారు. ఐదారేండ్లుగా 2 లక్షల క్వింటాళ్లకు మించడం లేదు. ఖరీఫ్ మినుము, పెసర పంటలు కూడా చేతికి రాకుండానే నేల మట్టం అవుతున్నాయి. అప్పట్లో లక్ష క్వింటాళ్ల వరకు సాధించిన పెసర, మినుము పంటలు 20 వేల క్వింటాళ్లకు మించడం లేదని సమాచారం. డీసీఎంఎస్‌లో ఉద్యోగుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. యేటా ఒకరిద్దరు రెగ్యులర్ ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్నారు. కొత్తగా నియామకాలు చేపట్టడం లేదు. వారి స్థానంలో తాత్కాలిక వేతనంపై నియమించిన ఉద్యోగులు పని చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా అంతటా కలిపి 80 మంది వరకు ఉన్న రెగ్యులర్ ఉద్యోగుల్లో ప్రస్తుతం 25 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మరో పది మంది తాత్కాలిక వేతనంపై పని చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో తాండూరు, వికారాబాద్, పరిగి, శంకర్‌పల్లి, చేవెళ్ల, మేడ్చల్, ఇబ్రహీంపట్నం కేంద్రాలలో డీసీఎంఎస్ బ్రాంచిలు ఉన్నాయి.

ప్రతీ బ్రాంచి కార్యాలయాలకు అనుబంధంగా దుకాణ సముదాయాలు నిర్మించారు. నెలనెల అద్దె రూపంలో సంస్థకు ఆదాయం చేకూరుతోంది. తాండూరులో పప్పు మిల్లు, రైస్‌మిల్లు ఉండగా, పరిగిలో రైస్‌మిల్లు ఉన్నాయి. ప్రస్తుతం తాండూరు దాల్‌మిల్లు, రైస్‌మిల్లు మూతపడ్డాయి. యంత్రాలు తుప్పుపట్టి నిరుపయోగంగా మారాయి. డీసీఎంఎస్‌కు ఉన్న ఆస్తుల విలువ రూ.500 కోట్ల పైమాటే అంటున్నారు. ఈ ఆస్తులు కాపాడుకొనే బాధ్యతలను సిబ్బంది నిర్వహిస్తున్నారు. వారికి పెద్దగా పనులు కూడా లేక చేతులు గిల్లుకుంటున్నారు.

దుకాణ సముదాయాలపై వచ్చే అద్దెను బ్యాంకులో జమ చేసి వాటి ద్వారానే ఉద్యోగుల వేతనాలు పొందుతున్నట్లు తెలుస్తున్నది. మార్క్‌ఫెడ్‌లో డీసీఎంఎస్‌ను విలీనం చేస్తారనే ప్రచారం ఇటీవల ఎక్కువగా వినిపిస్తోంది. అయితే, మార్క్‌ఫెడ్ పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదని అంటున్నారు. నవంబరు నాటికల్లా మార్క్‌ఫెడ్‌లో విలీనం చేయవచ్చని ఉద్యోగులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మార్కెటింగ్‌శాఖ మంత్రి తీసుకునే నిర్ణయంపైనే డీసీఎంఎస్‌ల భవితవ్యం ఆధారపడి ఉన్నది. యేడాది క్రితమే డీసీఎంఎస్ పాలకవర్గాల పదవి కాలం ముగిసింది. చైర్మన్, డైరెక్టర్లు లేనందున సంస్థ అభివృద్ధికి నయాపైసా ఖర్చు చేయాలన్నా నిబంధనలు అడ్డుపడుతున్నాయి.

తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులుగా మచ్చ జంగయ్య

మంచాల అక్టోబరు 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలం కాగజ్‌ఘాట్ గ్రామానికి చెందిన మచ్చ జంగయ్య శనివారం నియామకమయ్యారు.ఈ సందర్భంగా మచ్చ జంగయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్,రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మచ్చ జంగయ్యకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

నిర్లక్ష్యానికి నిలువుటద్దం

ఫోన్ మాట్లాడుతూ స్టీరింగ్ వదిలేసి డ్రైవింగ్

షాద్‌నగర్ డిపో ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం

షాద్‌నగర్, అక్టోబర్ 04, ప్రభాతవార్త : షాద్ నగర్ ఆర్టీసీ డిపో నుండి శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిరక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు. షాద్ నగర్ చౌరస్తా నుండి మొదలుపెట్టి ప్రస్తుతం శంషాబాద్ వరకు వచ్చినా కూడా డ్రైవర్ అదే పనిగా ఫోన్ మాట్లాడుతూ మధ్య మధ్యలో రెండు చేతులతో ఫోన్లో మాట్లాడుతూ స్టీరింగ్ విడిచిపెట్టి మరి విన్యా సాలు చేస్తూ ప్రయాణికులకు కంటపడడంతో వారు బిక్కు బిక్కున ప్రయాణం చేస్తున్నారు. ఓవైపు స్పీడుగా వెళ్తూనే మరోవైపు ఫోన్ కాల్ అదే పనిగా నిరంతరం మాట్లాడుతూ కనిపించాడు. ఇదేమని బస్సులో విట్యాలకు చెందిన ఇసాక్ అనే యువకుడు డ్రైవర్‌ను ప్రశ్నించగా తనకు అర్జెంటు ఉంది అంటూ నిరక్ష్యం సమాధానం చెప్పాడు. ఇలా చేతులు విడిచిపెట్టి అస్తమానం డ్రైవింగ్ చేస్తూ ఉంటే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా అతను ఏమాత్రం పట్టించుకోకుండా బేఖాతరు చేస్తూ డ్రైవింగ్ చేస్తూ కనిపించాడు. అతను తీసిన వీడియోలో కూడా ఒక్కోసారి స్టీరింగ్ రెండు చేతులు విడిచిపెట్టి మరి డ్రైవింగ్ చేస్తూ ఫోన్ పట్టుకొని మాట్లాడడం దృశ్యాలు కనిపించాయి. షాద్ నగర్ ఆర్టీసీ బస్సు నంబర్ టీఎస్ 07యుజే 888. ప్రయాణికులు

ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్

ఇదేం చోద్యం అని ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని తాటికాయంత అక్షరాలతో ప్రభుత్వం ప్రచారం చేస్తుంటే డ్రైవర్లు మాత్రం ఇలా నిరక్ష్యంగా తమకు అవసరం పడిందని డ్రైవింగ్ చేస్తూ నిరంతరంగా ఫోన్లు మాట్లాడుతూ విన్యాసాలు చేస్తూ ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టి నడుపుతున్న తీరు సర్వత్రా ఆక్షేపనీయం.

కొత్త వైన్ షాపుల కోసం దరఖాస్తుల వెల్లువ

...ఈ నెల 18వ తేదీ దరఖాస్తులకు చివరి గడువు

..23న వైన్స్‌ల దరఖాస్తుదారుల ఎంపికకు డ్రా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 4, ప్రభాతవార్త: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కొత్త వైన్స్‌ల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతోంది. మేడ్చల్ యూనిట్ పరిధిలో 118వైన్స్ షాపులు ఉండగా, మల్కాజ్‌గిరి యూనిట్‌లో 88వైన్‌షాపులు ఉన్నట్లు తెలిపారు. వైన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకోవటానికి 3లక్షల రూపాయల డిడి చలాన్ తీసి ప్రతి దరఖాస్తు వెంట సమర్పించాల్సి ఉంటుంది. మేడ్చల్ యూనిట్‌కు సంబంధించి వీటికి శనివారం వరకు మాత్రం 20 దరఖాస్తులు మాత్రం అందినట్లు మేడ్చల్ యూనిట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఫయాజుద్దీన్ తెలిపారు. అదే విధంగ మల్కాజ్‌గిరి యూనిట్ పరిధిలో కొత్త వైన్స్‌ల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉన్నందున ప్రస్తుతం తక్కువ సంఖ్యలోనే దరఖాస్తులు అందినట్లు, సోమవారం నుంచి దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో అందే అవకాశం ఉందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. 2025డిసెంబరు1నుంచి 2027నవంబరు30వరకు రెండేళ్ల పాటు వైన్స్‌షాపుల నిర్వాహణకు 2025 సెప్టెంబరు 26న కొత్త వైన్స్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. సెప్టెంబరు 26వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన సంగతి విధితమే. వైన్స్‌లకు కేటగిరిలు ఎస్సీ,ఎస్టీ, గౌడ, ఓపెన్ (ఇతరుల)కు వైన్స్‌షాపులకు రిజర్వేషన్లు కేటగిరిలు లాటరీ పద్ధతిలో ఖరారు చేసిన సంగతి

దరఖాస్తులు ఎక్సైజ్ వారికి అందజేస్తున్న దృశ్యం

తెలిసిందే. ఈ నెల 23వ తేదీన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఫీర్జాదిగూడలో కొత్త వైన్స్‌ల ఏర్పాటుకు చేసుకున్న ధరఖాస్తులను షాపుల వారీగ లాటరీ (డ్రా) పద్ధతిలో ఎంపిక చేయనున్నారు. అయితే లాటరీలో వైన్స్‌లు రాని వారికి ధరఖాస్తులు చేసుకున్న వారికి 3లక్షల రూపాయలు తిరిగి ఇవ్వబడదు అని ముందుగానే తెలియజేయటం జరిగింది. అయితే దీంతో ధరఖాస్తులు చేసుకునే వారు ఆచితూచి ఆలోచిస్తున్నారు. ధరఖాస్తు చేసుకున్న వారికి లాటరీలో ఒక వేళ వైన్స్ రాకుంటే 3లక్షల రూపాయలు తిరిగి రావని అవి గల్లంతు అయినట్లేనని స్పష్టం అవుతుండటంతో ధరఖాస్తులు చేసుకునే వారు ఆచితూచి వ్యవరిస్తున్నారు. ఏది ఏమైనా సోమవారం నుంచి ధరఖాస్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని సంబంధిత అధికారుల నుంచి సమాచారం. మల్కాజ్‌గిరి యూనిట్‌లో 118 ధరఖాస్తులు

బెల్టుతీయండి సార్

ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న పాతతాండూరు వాసులు

తాండూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరులో విచ్చలవిడిగా రాత్రి పగలు తేడా లేకుండా కొనసాగుతున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలంటూ తాండూరు మున్సిపల్ పరిధి పాత తాండూరు వాసులు ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించారు. శనివారం పెద్ద ఎత్తున కాలనీ వాసులు ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాటా డుతూ.. పాత తాండూరులోని తెలుగగడ్డ ప్రాంతంలో విచ్చల విడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాత్రి, పగలు తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేప డుతున్నారని, పెద్దలు, యువకులు మద్యానికి బానిసలు అవు తున్నారని మండి పడ్డారు. మద్యం విక్రయాల వల్ల పలు కుటుం బాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో శుక్రవారం ఓ వ్యక్తి నీటి సంపులో పడి మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. వెంటనే అధికారులు బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని.. లేదంటే ఎక్సైజ్ కార్యాలయానికి తాళం వేసేందుకు కూడా వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ విష యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసు కునేలా చూస్తామని సిబ్బంది తెలుపడంతో వారు శాంతించారు.

టెంట్ హౌస్‌లో అగ్నిప్రమాదం..!

-- పక్కనే ఉన్న మరో రెండు షాపులకు వ్యాపించిన మంటలు

-- తాండూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఘటన

-- మంటలను ఆర్పివేసిన ఫైర్ సిబ్బంది

తాండూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఓ టెంట్ హౌస్‌లో అగ్రి ప్రమాదం జరిగింది. టెంట్ హౌస్ నుంచి చెలరేగిన మంటలు పక్కనే ఉన్న మరో రెండు షాపులకు వ్యాపించాయి. ఈ సంఘటన శనివారం తాండూరు పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి స్థానికులు, బాధితులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని కోడంగల్ రోడ్డు మార్గంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జికింద ఎంఎస్ టెంట్ హౌస్‌ను నిర్వహిస్తున్నారు. ఈ షాపు లకు ముందు భాగంలోని ఓ చిన్న షెడ్‌లో టెంట్ హౌస్‌కు సంబం దించిన సామాగ్రిని ఉంచారు. శనివారం ఉదయం షెడ్డులో నుండి అకస్మాత్తుగా మంటలు ఎగిసి పడ్డాయి. క్రమంగా మంటలు పక్కనే ఉన్న ఓ ఆటో మోబైల్ షాపుతో పాటు వెల్డింగ్ షాపుకు వ్యాపించాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక అధికారులు

అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. అప్పటికే టెంట్ హౌస్లఓని సామాగ్రి పూర్తిగా కాలి బూడిదైపోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ 2లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అయితే, అగ్ని ప్రమాదం జరిగిన టెంట్ హౌస్‌లో విద్యుత్ సరఫరా లేదని, అంతేకాకుండా పక్కన ఉన్న ఆటో మోబైల్ సాపులో కూడా విద్యుత్ కనెక్షన్ లేదని నిర్వాహకులు తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు టెంట్ హౌస్‌కు నిప్పుపెట్టి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

గురుకుల్ మైదానంలో

అట్టహాసంగా దసరా వేడుకలు

ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో దసరా వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో ఇక్కడ ఉత్సవాలను భారీస్థాయిలో నిర్వహించారు. దసరా సందర్భంగా మైదానంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి సంగీత కార్యక్రమం, జమ్మిచెట్టుపూజ, అలాయ్‌బలాయ్, రావణదహనం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వందలాది మంది ఘట్‌కేసర్ పట్టణ వాసులు నూతన వస్త్రాలు ధరించి గురుకుల్‌కు చేరుకొని దసరా వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ దంపతులు పాల్గొని జమ్మిచెట్టుకు అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య శమీ పూజలు చేశారు. వేడుకల్లో భాగంగా ఆకాశంలో వివిధ రకాల బాణాసంచాల శబ్దాలు, మిరుమిట్లు గొల్పిన కాంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారీ 50 అడుగుల రావణ ప్రతిమను తయారుచేసి బాణాసంచా శబ్దాలు, ఆకాశంలో తరాజువ్వల కాంతుల నడుమ రావణుడి ప్రతిమను దహనం చేశారు. వివిధ రకాలుగా మిరుమిట్లు గొల్పిన పలు భాణాసంచాలు, పాము బుసకోడుతూ విషం

చిమ్ముతున్నట్లు కాల్చిన బాణాసంచా అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం అలాయ్‌బలాయ్ కార్యక్రమం జరుగగా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలను అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపి కార్యక్రమం నిర్వహించినందుకు మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్‌ను మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్ సన్మానించి గదను అందజేసి అభినందించారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ, బర్ల శశికళ, బేతాల నర్సింగ్‌రావు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధాన ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, జేసీఎస్ఎస్ అధ్యక్షులు అంకం రాజేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైంగ్ సెక్రటేరీ శివరాత్రి సురేశ్, సభ్యులు పాల్గొన్నారు. గురుకుల్‌లో సిఐ బాలస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యంలో వాహనాలు గురుకుల్‌కు రావడంతో కార్యక్రమం ముగిసిన తర్వాత ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దసరా సందర్భంగా పట్టణంలో మద్యం, మాంసం, చికెన్ విక్రయాలు జోరుగా జరిగాయి. ఘట్‌కేసర్ పట్టణంలో దసరా కోనుగోళ్లతో మార్కెట్ రద్దీగా మారి దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా వ్యాపారులు,

కార్యాలయాలలో యాజమానులు పూజలు చేశారు. మైసమ్మగుట్ట, శివారెడ్డిగూడ, మర్రిపల్లిగూడ దేవాలయాల ఆవరణలో వాహనపూజలు నిర్వహించారు. బంతి, చామంతి పూలు, గుమ్మడికాయలు, కొబ్బరికాయల అమ్మకాలు జోరుగా జరిగాయి. మద్యం, మాంసం, చికెన్ విక్రయాలు జోరుగా జరిగాయి. దసరాకు ప్రజలు సొంత గ్రామాలకు వెళ్లి వస్తుండటంతో వాహనాలతో హైదరాబాద్-..భూపాలపట్నం జాతీయ రహదారిపై విపరీతమైన రద్దీ నెలకొంది.

అడవి పందుల నుండి

పంటలను రక్షించుకుందాం..

పరిగి టౌన్ అక్టోబర్ 4 ప్రభాతవార్త : రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిపేర్కొన్నారు.పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పంట పొలాల చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేయవద్దంటూ పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...గ్రామాల్లోకి వచ్చి పంట పొలాలను పాడుచేస్తున్న అడవి పందులను చట్ట ప్రకారం అంతం చేద్దామని అన్నారు. పంట పొలాలను రక్షించేందుకు వేసిన విద్యుత్ కంచె రైతులనే బలి తీసుకుంటుందని,పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6 మంది రైతులు పంటలను రక్షించేందుకు ఏర్పాటు చేసిన కంచెకు బలి అయ్యారని తెలియజేశారు.తమ పంటను రక్షించేందుకు విద్యుత్ కంచె ఏర్పాటు చేసి పక్క పొలం రైతులకు కూడా ప్రాణాలను బలి తీసుకుంటున్నారన్నారు. తమ పంట పొలాలకు కంచెలుగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి రైతులను బలి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. రైతుల పంట పొలాలను పాడు చేసే అడవి పందులు ఉన్న వివరాలను లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకుంటే చట్టపరంగా ఏర్పాటు చేసిన (హంటర్) షూటర్ ద్వారా అడవి పందులను అంతం చేస్తున్నారని తెలియజేశారు.రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలియజేశారు.అడవి పందుల బేడుద ఉన్న రైతులు మీ గ్రామం యొక్క స్పెషల్ ఆఫీసర్ లేదా పంచాయతీ కార్యదర్శి ద్వారా క్రింద ఉన్న ఫార్మ్ పై సంతకం చేయించి అటవీ శాఖ అధికారులకు (డిఎఫ్ఓ) దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. వివిధ గ్రామాల రైతులు అడవి పందులను ద్వారా పంటలను నష్టపోతున్నారని వివిధ గ్రామ రైతులు స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం ద్వారా తెలియశారు.

(మొదటి పేజీ తరువాయి)

లోకల్ వార్‌లో 'వి'షాద్ నగర్

కేటాయించారు. ఒక్క నందిగామ మాత్రమే జనరల్ కేటగిరిలో ఉంది. ఈ స్థానాల పైన కూడా ఆశలు పెట్టుకున్న నాయకులకు నిరాశ మిగిలింది. ముఖ్యంగా గ్రామీణ స్థాయి నాయకులు ఎంపీటీసీలు రంగంలోకి దిగి ఎంపీపీలు కావాలనుకున్నారు.

ఈ జాబితాలో కాంగ్రెస్ ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి కూడా ఉన్నారు. అలాగే అన్ని మండలాలలో మండల స్థాయి నాయకులు జనరల్ కేటగిరిలో ఆయా పదవులపై ఆశలు పెట్టుకున్నారు. కానీ అందరికీ నిరాశ మిగిలింది. పరిస్థితి ఏమిటంటే ప్రస్తుతం కేటాయించిన రిజర్వేషన్ల కేటగిరిలో అధికార పార్టీకి అభ్యర్థులను వెతకడమే క్లిష్టమైన సవాలుగా మారుతుంది.

ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, షాద్ నగర్

తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, కేశంపేట

బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

వెంకట్ రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, ఫరూఖ్ నగర్

మరి ఎలా లెక్కా పత్రం లేకుండా రిజర్వేషన్ల కేటాయింపు జరిగిందంటూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గెలుపు సవాలే.. స్థానిక సంస్థల ఎన్నికల విషయానికి వస్తే అధికార పార్టీకి మరి సమానమైన పట్టు గ్రామీణ ప్రాంతాలలో ఉంది.

నువ్వా నేనా అన్న రీతిలో పోరాటం జరిగితేనే గెలుపు సాధ్యమవుతుంది. బీఆర్ఎస్ కు సంబంధించి అన్ని రిజర్వేషన్ల కేటగిరిలోను చురుకైన నాయక గణం ఉంది. ఇక్కడ ఆశావాహుల సంఖ్య కూడా తక్కువే. దీనితో ఆ పార్టీ సమర్థులైన నాయకులను మండలాల వారిగా నిలపెట్టేందుకు పూర్తి అవకా

నందిగామలో అమ్మవారికి పూజలు చేస్తున్న నాయకులు

నందిగామలో వైభవంగా శోభాయాత్ర

దుర్గామాత పూజల్లో ప్రముఖులు

నందిగామ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు శుక్రవారం నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు పూజలు చేశారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన ప్రత్యేక వాహనంలో అమ్మవారిని ఊరేగింపు నిర్వహించి విజయవాడ కృష్ణ నదిలో నిమజ్జనానికి తరలించారు. ఈ వేడుకల్లో మాజీ జడ్పీవై చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్‌లు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, వంకాయల రామన్న, కొమ్ము కృష్ణ.మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి, సి నర్సింలు, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, బి జంగయ్య గౌడ్, కేశమోని ఆంజనేయులు, శివగళ్ళ సుమన్, గ్రామస్తులు, శివాజీ యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ యాదయ్యను సన్మానించిన యువత



మేకగూడలో ఎస్సైని సన్మానించిన శ్రీ సాయి శివాజీ యూత్ సభ్యులు

నందిగామ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : నందిగామ మండలం మేకగూడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం నందిగామ సబ్ ఇన్స్పెక్టర్ కావలి యాదయ్యను శ్రీ సాయి శివాజీ యూత్ సభ్యులు సన్మానించారు. దుర్గామాత పూజల అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ యువ నాయకుడు బండారు రాజు ముది రాజ్, ఎడ్ల వెంకటేష్, గ్రామ యువకుల తదితరులు పాల్గొన్నారు.

కోనో కార్పస్ మొక్కలను తొలగించండి

జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్

నందిగామ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : హరితహారం లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా దారి పొడుగునా నాటి పెంచిన కోనో కార్పస్ మొక్కలతో పర్యావరణ కాలుష్యం కలుగుతుందని, మానవ మనుగడకు ప్రశ్నార్థకమైన కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను) మండల అధికారులకు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మొక్కల నుండి వెలువడే విషవాయువులతో చర్మ వ్యాధులు, శ్వాస సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి మొక్కలు నాటువద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన మండలంలోని ఆయా గ్రామాలలో మొక్కలు నాటి పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రాణహాని కలిగించే మొక్కలను తొలగించి వాటి స్థానంలో ఇతర పండ్లు, పూలు ఇతర మొక్కలు నాటాలని సూచించారు.

ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

ఇంచార్జి ఎంపీడీవో షఫీ

ధారూరు, అక్టోబర్ 04 ప్రభాతవార్త: స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ప్రతి సోమవారం ధారూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని రద్దు చేయడం జరిగిందని ధారూర్ మండల పంచాయతీ అధికారి (ఇంచార్జి ఎంపీడీవో) షఫీ ఉల్లా ఖాన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జడ్పిటిసి ఎంపిటిసి స్థానిక సంస్థల ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని చెప్పారు. ఈ విషయాన్ని మండల ప్రజలందరూ గమనించి సహకరించాలని ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవరు కూడా రావద్దని సూచించారు.

వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్

వికారాబాద్, అక్టోబర్ 04, ప్రభాతవార్త ః జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవ్వరు కూడ రావద్దని తెలిపారు.

భక్తులకు జక్కు అన్న ప్రసాద వితరణ



మంగళపల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

ఆమనగల్లు, అక్టోబరు 04, ప్రభాతవార్త: మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, జ్యోతి దంపతులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని రెండు దుర్గామాత మండపాల వద్ద జక్కు దంపతులు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు అనంతరెడ్డి దంపతులను ఉత్సవ కమిటీలు ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సవాలకు హాజరైనారు . ఈ పూజా కార్యక్రమాలలో మాజీ ఉపసర్పంచ్ గండికోట మురళి, మాజీ వార్డు సభ్యులు రామకృష్ణ, తనయ్య, రామస్వామి, శీలం వెంకటేష్, కటికం వెంకటేష్, గ్రామస్తులు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి

స్వర్గీయ ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న అవినాష్ రెడ్డి

షాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన మాజీ హోం మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. మాజీ హోంమంత్రి దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతిని పురస్కరించుకొని శనివారం షాబాద్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన ఎంతో పోరాటం చేశారని అన్నారు. అలాగే నిరుపేదల అభ్యున్నతి కోసం ఆయన కృషిచేసి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు నర్సింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్ యాదవ్, దేవేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రణతి, రుక్షితలకు ఘన నివాళి

దుద్యాల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతికి చెందిన ప్రణతి, 8వ తరగతికి చెందిన రుక్షిత శుక్రవారం మరణించిన విషయం పాఠకులకు విదితమే.. వారి ఆత్మకు శాంతి కలగాలని శనివారం పాఠశాలలో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతాపాన్ని తెలియజేస్తూ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ రామారావు ఉపాధ్యాయులు మల్లప్ప, కే. రవీందర్ గౌడ్, సుధాకర్ రావు, అభయ కుమార్, రవి నాయక్, శ్రీనివాస్, ముకుంద రెడ్డి, రమేష్, వహీద్, నరహరి రెడ్డి, సాలి భాయి, మాధవి, నవీన, శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణతి, రుక్షితలకు నివాళ్ళు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పెద్ద ఉమ్మెంతాల్‌లో విగ్రహాల ప్రతిష్ట

పూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని పెద్దఉమ్మెంతాల్ గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో ఈ నెల 6వతేదీనుండి 10వ తేది వరకు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణదాత గోవార్ధన్‌రెడ్డి శనివారం ఒకప్రకటనలో తెలిపారు. 6వతేది సోమవారం ఉదయం 8గంటలకు శ్రీ తిరుమల నాథస్వామివారి ధ్వజారోహణం, విగ్రహాల ఊరేగింపు, గణపతిపూజ, పుణ్యవచనము, రక్షాబంధనం, ఋత్విక్‌వర్ణము ,నవగ్రహవాస్తు సర్వతో మండలము, యోగనిక్షేత్ర పాలక ఆవాహన,యోగశాల ప్రవేశము, అగ్నిమథనము,అగ్ని ప్రతిష్ట,గణపతి నవగ్రహవాస్తు ,సర్వతో బద్ర,యోగనిక్షేత్ర పాలకహోమములు, తదుపరి ప్రతిష్ట మూర్తల జలాదివాసం,మహా మంగళ హారతి ,మంత్ర పుష్పము,తీర్థప్రసాద వితరణ,రాత్రి 6గంటలనుండి హనీయుల ప్రవచనములు,భజన కార్యక్రమాలు ఉంటాయని వివ రించారు.7వతేది మంగళవారం ఉదయం శాంతపాదము ,వేదపఠనము,మండప ఆవాహిత దేవతల షోడషోపచారపూజ ,మూలమంత్ర హోమములు,తదితర కార్యక్రమాలతోపాటు సాయం త్రం 6గంటలకు మహనీయుల ధార్మిక ప్రవచనములు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.8వతేది బుధవారం ఉదయం 9-30గంటలకు మహనీయులు శ్రీవెంకటదాసులవారి అద్వర్యంలో యంత్ర ,విగ్రహ,ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం ,అలంకారణ, మహా మంగళహారతి, రాత్రి భజన తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. 9వతేది గురువా రం ఉదయం 9గంటలనుండి శ్రీసుదర్శన యాగం ,పూర్ణాహుతి ,మహా మంగళ హారతి,మంత్ర పుష్పము,రాత్రి మహనీయుల ప్రవచనా లు,భజన తదితర కార్యక్రమాలు జరుగు తాయన్నారు. తఅదేరోజు సాయంత్రం 5గంట లకు అన్నమయ్య పదకోకిల,పద్మశ్రీ పురస్కార గ్రహిత డా.శోభరాజు అద్వర్యంలో అన్నమయ్య సంకీర్తనలు జరుగనున్నట్లు తెలిపారు. 10వతేది శుక్రవారం ఉదయం 9గంటలకు శ్రీపవమాన యాగం, పూర్ణాహుతి, మహామంగళహారతి మంత్రపుష్పము,తీర్థ ప్రసాద వితరణ,సాయంత్రం మహనీయుల ధార్మిక వచనములు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివ రించారు.ఇట్టి కార్యక్రమాలకు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్‌లో విగ్రహాల ప్రతిష్టకు సిద్ధమైన ఆలయం

మోజు తీరాక ఛీత్కారం

ప్రేమికుడి మోసానికి యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య

-బాధ్యులపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

వికారాబాద్, అక్టోబర్ 04, ప్రభాతవార్త : మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. ఈ విషయం పెద్దలకు తెలియడంతో బాలిక వయస్సు పెళ్ళికి సరిపోదని, మేజర్ అయ్యాక పెళ్ళి చేస్తామని ఇరువురికి నచ్చ చెప్పారు. తీరా మేజర్ అయ్యాక ఆ యువకుడిని పెళ్ళి చేసుకోమని ఆ యువతి నిలదీసింది. దీంతో ఆ నయవంచకుడు పెళ్లి చేసుకోనని మొహం మీద చెప్పడంతో మనస్థాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన వికారాబాద్ మండలంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి మృతురాలు బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మండలంలోని ఓ తండాకు చెందిన నరేష్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం ఇరువురి కుటుంబ సభ్యులకు తెలియడంతో పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు.

బాలికకు పెళ్ళి వయస్సు లేదని, మేజర్ అయ్యాక పెళ్ళి చేసుకోవాలని పంచాయితీ పెద్దలు సూచించారు. ఈ మధ్యనే బాలిక 18 సంవత్సరాలు నిండటంతో పెళ్ళి చేసుకోవాలని నరేశ్‌ను కోరింది. దీంతో నరేశ్ పెళ్లి చేసుకునేందుకు నిరాకరించాడు. దీంతో మనస్థాపం చెందిన ఆ యువతి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసకుంది. ఈ మేరకు వికారాబాద్ పోలీసులు నరేష్ అతని కుటుంబ సభ్యులపై పోక్సో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

షాబాద్‌లో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

దుర్గామాత శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు

షాబాద్, చందన వెళ్ల గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిమజ్జనం కార్యక్రమాలు

షాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : దుర్గామాత నవరాత్రుల్లో చివరిరోజైనా శనివారం షాబాద్ మండల కేంద్రంతో పాటు చందనవెల్లి, వివిధ గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగలో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు. చందనవెల్లి గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవిని గ్రామంలోని పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. ఇందులో మహిళలు ఆటపాటలు, చిన్నారు శ్లోకాలు, భక్తులు కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల నవనీత స్వామి, మాజీ సర్పంచులు నరసింహారావు, పంతులు శకుంతల, గ్రామ నాయకుడు గడీల కిష్టయ్య, ఆంజనేయులు, నర్సింహులు, రామ చందర్, రాఘవచారి, బాలరాజు మైపాల్ రెడ్డి మహేందర్ రెడ్డి, రామ్ చందర్, శ్రీనివాస్, నరేష్, రాజమల్లు, సుధాకర్ రెడ్డి, వెంక టేష్, శ్రీహరి, వెంకటయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ కంప్యూటర్ పై అవగాహన అవసరం

ఇన్ఫోటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ జానంపేట శివరాజ్‌గౌడ్

షాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : చదువుకున్న ప్రతి ఒక్కరూ కంప్యూటర్‌పై సాధారణ అవగాహన ఏర్పాటు చేసుకోవాలని ఇన్ఫోటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ జానంపేట శివరాజ్ గౌడ్ అన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని యూనిక్యూ ఇన్ఫోటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ధృవపత్రాలు (సర్టిఫికెట్లు) శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా గత 14 సంవత్సరములుగా షాబాద్ మండల కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు, ఇక్కడ కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఆధునిక యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమైందని, ప్రతి రంగంలోనూ కంప్యూటర్ వాడకాన్ని మౌలిక అవసరంగా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో ఉద్యోగాలు పొందేందుకు, స్వయం ఉపాధి సాధించేందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కంప్యూటర్‌లో నైపుణ్యం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శిక్షణ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఇనిస్ట్యూట్ డైరెక్టర్ శివరాజ్ గౌడ్

స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన బొబ్బిలిగామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

పట్నం అవినాష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

షాబాద్, అక్టోబర్ 4,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన సమక్షంలో షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బొబ్బిలిగాగ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బేగరి విజయలక్ష్మి, బేగరి అనిల్, ఆవుల అంజయ్య, పర్వేద సత్తయ్య, బేగరి భరత్, బైండ్ల కృష్ణ, వినయ్ కుమార్ రెడ్డి, బేగరి పెద్ద అనిల్, జోగు ప్రవీణ్ తోపాటు మరి కొంతమంది గులాబీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికలు ఏవైనా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని చెప్పారు. స్థానిక సంస్థలలో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు సుధాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి

ఎస్సై యాదగిరి

దుద్యాల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, నిబంధనలు పాటించాలని దుద్యాల్ ఎస్సై యాదగిరి పేర్కొన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియా, బహిరంగ వేదికల ద్వారా, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని వ్యక్తి, రాజకీయ పార్టీ, కులం, మతం మీద దుష్ప్రచారం, అవమానకర వ్యాఖ్యలు, తప్పుడు వార్తలు, ద్వేష ప్రసంగం చేయడం నిషేధించబడ్డాయని వీటిని చట్టపరమైన నేరాలుగా పరిగణించి క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైనచర్యలు తీసుకుంటామన్నారు. వాట్సాప్ గ్రూప్‌లలో అడ్మిన్‌ల ద్వారానే సందేశాలు పంపబడేటట్లు చూడాలని గ్రూప్లో ఎలాంటి నేరారోపణలు జరిగిన అడ్మిన్ బాధ్యత అన్నారు. ప్రయాణం చేసేటప్పుడు రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లరాదని, అత్యవసర సమయాల్లో తగిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఓటు కోసం ఏదైనా ఇవ్వడం, తీసుకోవడం నిషేధం అన్నారు. అక్రమ మద్యం కలిగి ఉండడం, పంచడం నేరమని, ప్రశాంతంగా, న్యాయంగా ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరు ప్రభుత్వ శాఖలకు సహకరించాలన్నారు. లంచాలు, బెదిరింపులు డబ్బు లేదా మద్యం పంపిణీ కులం/ మతం ఆధారంగా ప్రచారం చేయడం వర్గాల మధ్య శత్రుత్వం ప్రేరేపించడం వివరాలు లేకుండా ప్రచార పత్రాలు పోస్టర్లు ముద్రించడం నిషేధం అన్నారు. ఎన్నికల్లో లంచం ఇవ్వడం తీసుకోవడం తప్పుడు వార్తలు పుకార్లు ప్రచారం చేసి ప్రజల్లో కల్లోలం సృష్టించడం నేరం అన్నారు . వివిధ నేరాలకు సంబంధించి రిప్రజెంటేషన్ ఆఫ్ ద పీపుల్ యాక్ట్:1951, భారతీయ న్యాయ సంహిత, ఎక్సైజ్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు.

యమపాశమైన పేగు బంధం

తల్లిని హత్య చేసిన కొడుకు

మంచాల అక్టోబరు 4 ప్రభాతవార్త: మంచాల మండలం ఆరుట్లలో విషాదం నెలకొంది. శుక్రవారం రాత్రి మద్యం మత్తులో తల్లి ఐలమ్మను కొడుకు శ్రీకాంత్(32) సుత్తితో బలంగా కొట్టడం వల్లే చనిపోయిందని స్థానికులు చెబుతున్నారు.మద్యానికి డబ్బులు ఇవ్వనందుకే తల్లిని విచక్షణ రహితంగా కొట్టాడని గ్రామస్తులు తెలిపారు .హుటాహుటిన బాధితురాలిని ఆస్పత్రికి తరలించే క్రమంలోనే ఐలమ్మ మృతి చెందింది.పోలీసుల నిందితుడు శ్రీకాంత్ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సర్కారు బడుల బలోపేతానికి సహకరించండి

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ గౌడ్

షాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎలుగొండగూడ గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ గౌడ్ అన్నారు. ఎలుగొండ గూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పల్లె విఠల్ రెడ్డి రైటింగ్ ప్యాడ్స్ ఉచితంగా శనివారం పంపిణీ చేశారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ అందజేసిన విట్టల్ రెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ విట్టల్ రెడ్డి అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. తమ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దే అనునిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస చారీ, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యాయులు జేమ్లా, శ్వేతా, విద్యార్థులు పాల్గొన్నారు.

నాయకా మేలుకో

(మొదటి పేజీ తరువాయి)

పనిచేసిన చాపరాజు, రాఘవేందర్ గౌడ్, మల్లేష్ గౌడ్ వంటి బీసీ నేతలు అధ్యక్ష పదవిపై కన్నేశారు. వీరంతా గతంలో కౌన్సిలర్లుగా పనిచేసి స్థానికంగా మంచి వర్గాన్ని సంపాదించుకున్నారు. ఎస్సీ వర్గానికి చెందిన బీపీటీ రాజు కూడా గతకొంత కాలంగా పదవి కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్తగా మాజీ కాంట్రాక్టర్ సంతోష్ గౌడ్ కూడా ఇటీవల కసరత్తులు చేస్తున్నారు. ఆయనకు పరోక్షంగా కొంతమంది పెద్దల మద్దతు లభిస్తోందని పార్టీ వర్గాల సమాచారం.

ప్రస్తుత పరిస్థితి : పార్టీ సీనయర్ నాయకుడైన కిష్టాపూర్ శ్రీనివాస్ రెడ్డి దాదాపు 20 ఏళ్ల పాటు మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలో పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. ఏడేళ్ల క్రితం ఆయన సారధ్యంలో ఉన్న కమిటీ కాలపరిమితి ముగిసింది. అనంతరం తాత్కాలికంగా పార్టీ బాధ్యతల కోసం అడ్‌హాక్ కమిటీని నియమించారు. ప్రస్తుతం అధికారికంగా పదవి లేకున్నా, పార్టీ కార్యకలాపాలు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. ఎంతకాలం సీనియర్ల చేతుల్లోనే పగ్గాలు పెడుతుంటే తమకు అవకాశం దక్కేదెప్పుడు అని కొత్తతరం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్యకర్తల పక్క చూపులు

మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్‌లో నేతల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో అధ్యక్ష పదవి నియామకం డిసిసి చీఫ్ హరివర్ధన్‌రెడ్డికి తలనొప్పిగా మారింది. స్థానిక నేతలను సమన్వయ పరచటంతో చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం అవ్వడంలేదు. ఆశావహులుగా ఉన్న 21 మంది పేర్లను పిసిసికి ప్రతిపాదించారు కూడా. అయితే స్థానికంగా పార్టీలో ఒక మాట మీదకు వస్తేనే ఈ పదవి నియామక వ్యవహారం సుగమనమవుతుందని పార్టీ పెద్దలు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విసిగిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు ఇతర పార్టీల వైపు వెళ్లేందుకు మొగ్గుచూపే అవకాశం ఉందని చర్చ కొనసాగుతోంది.

గంజాయి నిందితులతో యాచారం పోలీసులు

గున్ గల్ గేట్ వద్ద గంజాయి పట్టివేత

యాచారం,అక్టోబర్ 4,ప్రభాతవార్త : అనుమానాస్పద స్థితిలో వ్యక్తులను గుర్తించగా 8 కిలోల గంజాయి లభ్యమైన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నందీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం మండల పరిధిలోని గున్ గల్ గేట్ బస్టాండ్ వద్ద అనుమానాస్పద స్థితిలో వ్యక్తులను గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు బలరాం(21) ఉంగా పరియామి(21)లు హైదరాబాద్ చెందిన నీరజ్ కుమార్ యాదవ్ కు 8కిలోల గంజాయి 80 వేలకు విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. నిందితుల నుండి 8 కిలోల గంజాయి బ్యాగ్, మొబైల్స్ క్లోస్ టీం సమక్షంలో సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.